క్లుప్తంగా

25 వరకు నామినేషన్ల స్వీకరణ



నోటీస్ బోర్డులో నోటిఫికేషన్‌ను అతికిస్తు ఆర్వో, ఏఆర్వో

పాతపట్నం: కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విధంగా పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి గురువారం నోటిఫికేషన్ జారీ చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మండల అప్పారావు తెలిపారు. నోటిఫికేషన్‌ను తహసీల్దార్ కార్యాలయం నోటిస్ బోర్డులో అతికించామన్నారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజులు మినహా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. తహసీల్దార్ వై.ఎస్.వి.వి. ప్రసాదరావు ఉన్నారు.

నామినేషన్ కేంద్రం పరిశీలన



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెబ్ డీఎస్పీ త్రినాథరావు

నరసన్నపేట: నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ కేంద్రాన్ని సెబ్ డీఎస్పీ త్రినాథరావు గురువారం తనిఖీ చేశారు. నామినేషన్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారికి తగిన సూచనలు చేయాలని పోలీసులకు సూచించారు. ఎప్పుడెప్పుడు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేస్తారనేది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట సీఐ ప్రసాదరావుకు పలు సూచనలు చేశారు. ఆర్వో రామోహన్‌రావుతో కూడా మాట్లాడారు. కార్యాలయంలో సీసీ కెమెరాల నిఘా మధ్య నామినేషన్ ప్రక్రియ జరగనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

నేడు ధర్మాన కృష్ణదాస్ ప్రచారం

జలుమూరు: మండల పరిధిలోని సుబ్రహ్మణ్యపురం, వెంకటాపురం గ్రామాల్లో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు,అన్ని విభాగాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు



విగ్రహాలకు శుద్ధి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఉండాలని మాజీ ఎంపీపీ శిమ్మ శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శిమ్మ సాంబశివరావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో గల కోదండరామ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మూడు రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాల్లో గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ నవమితోపాటు వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం సీతారాముల కల్యాణం, భక్తులకు అన్నసంతర్పణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సహకారంతో చేస్తున్నట్లు తెలిపారు.

జాగ్రత్తలు పాటించండి



మాట్లాడుతున్న ఏపీఓ, ఈసీ

మెళియాపుట్టి: ఎండల తీవ్రతంగా ఉండటంతో ఉపాధి పనుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో గురువారం సమీక్షించారు. ఉదయం ఆరు గంటలకే పనులు మొదలు పెట్టాలని, చల్లని సమయాలలో ముగించాలన్నారు. పని ప్రదేశంలో నీరు, నీడ తప్పనిసరిగా ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, వృద్ధులను పనుల్లోకి తీసుకురావొద్దన్నారు. తప్పనిసరిగా కొలతలు ఇచ్చి పనులు చేయాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రమణ (ఫైల్)

బూర్జ: మండలంలోని కొల్లివలస గ్రామానికి చెందిన బూరవెల్లి రమణ (45) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉప్పినివలస గ్రామ కోనేరు వద్ద బుధవారం జరిగిన ప్రమాదంలో రమణ తీవ్రంగా గాయపడ్డారు. మృతుడు రమణ తాపీమేస్త్రి. మృతుడుకి భార్య రాము, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



నరసన్నపేట: శివనగర్‌కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన శ్రావణి, గ్రీష్మ



పోలాకి: ప్రియాగ్రహారంలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన రామలింగంనాయుడు



ఆమదాలవలస: ఐ.జె.నాయుడు కాలనీలో కరపత్రం అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సీఎం జగన్‌కే ప్రజల మద్దతు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు
- ప్రచారానికి విశేష స్పందన

ప్రచార పర్వం



ఆమదాలవలస: ఐ.జె.నాయుడు కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని.. ఆయనే కావాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని, ఈ విషయం ప్రతి గడపలోనూ చెబుతున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు ఐ.జె.నాయుడు కాలనీలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చంద్రబాబు అబద్ధాలు, కూటమి కుప్పిగెంతులకు ప్రజలు చెక్ పెట్టేరోజు దగ్గరలోకి వచ్చిందన్నారు. కొత్తూరు మండలంలోని కుంటిభద్ర, నివగాం గ్రామాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉపాధి వేతనదారులతో మాట్లాడి వైఎస్సార్‌సీపీ మద్దతుగా నిలవాలని కోరారు. పోలాకి మండలం ప్రియాగ్రహారం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ధర్మాన రామలింగంనాయుడు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఇంటింటికీ సంక్షేమం అందించామన్నారు. కొత్తూరు మండలంలోని కర్లెమ్మ ఆర్ఆర్ కాలనీ, మహసింగి గూడల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. నరసన్నపేట మండలం బొరిగివలస సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తరఫున పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, ధర్మాన రామలింగన్నాయుడు, సోదరుడు ధర్మాన రామదాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్న బొరిగివలస, పెద్ద బొరిగివలస, కాలనీల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. నరసన్నపేట శివనగర్ కాలనీ, కలాసీ కాలనీ, పరిసర వీధుల్లో ఎమ్మెల్యే కృష్ణదాస్ కోడళ్లు శ్రావణి, గ్రీష్మ ఎన్నికల ప్రచారం చేపట్టారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని నీలమణిదుర్గ అమ్మవారి కాలనీలో 1, 2, 3 వీధులు, శివాజీనగర్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి తరఫున పార్టీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌లను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆలవలస మండలంలోని చిట్టివలస, గుంటవానిపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

-సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: నివగాంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: బొరిగివలస కాలనీలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణచైతన్య



పోలాకి: తులసిపేట జంక్షన్‌లో సోడా తాగుతూ ఎండకు సేదతీరుతున్న ధర్మాన కృష్ణచైతన్య, రామలింగంనాయుడు



నరసన్నపేట: బొరిగివలసలో కరపత్రాలు అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య



కొత్తూరు: కర్లెమ్మ ఆర్ఆర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



పాతపట్నం: నీలమణి అమ్మవారి కాలనీలో ప్రచారం చేస్తున్న సవిరిగాన ప్రదీప్



ఆమదాలవలస రూరల్: చిట్టివలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్

వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం



పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



పాల్గొన్న భక్తులు

నరసన్నపేట: స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ మండపంపై గురువారం శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. గీతామందిరం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి మహోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

శోభా యాత్ర..

నరసన్నపేట జట్టు కలాసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి మహోత్సవాల్లో భాగంగా గురువారం సీతారాముల ఉత్సవ విగ్రహాలకు మెయిన్ రోడ్డులో శోభాయాత్ర చేపట్టారు. దీంట్లో కలాసీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తప్పెటగుళ్లు నృత్యాలు ఆకట్టుకున్నాయి.



శోభాయాత్ర నిర్వహిస్తున్న కలాసీలు

ఆమదాలవలసకు చేరుకున్న ఈవీఎంలు



ఈవీఎంలను భద్రపరుస్తున్న అధికారులు

ఆమదాలవలస: నియోజవర్గంలో మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించనున్న ఈవీఎంలు గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌కి చేరుకున్నాయి. నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాల్లో ఉపయోగించనున్న ఈవీఎంలు ప్రత్యేక వాహనంలో తీసుకువచ్చారు. ఏఆర్ఓ కె.వేణుగోపాల్ వీటిని పరిశీలించి ప్రధాన పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వాహనాన్ని తెరిచారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, టీడీపీ నుంచి బి.వి.రమణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నుంచి బస్వా షణ్ముఖరావు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



పొందూరు: కింతలిలో రాజీనామా చేసిన వలంటీర్లు



నరసన్నపేట: రాజీనామా చేసిన వలంటీర్లు



సారవకోట: రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు



కొత్తూరు: కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న దిమిలి వలంటీర్లు

నరసన్నపేట: మేజరు పంచాయతీ పరిధి ఒకటో సచివాలయంలో ఉన్న 28 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు వలంటీర్లు పంచాయతీ కార్యదర్శికి తమ రాజీనామా పత్రాలను అందించారు. వైఎస్సార్‌సీపీ తరఫున స్టార్ క్యాంపైనర్లుగా ప్రచారం చేస్తామన్నారు. మండలంలో ఇప్పటివరకు 122 మంది వలంటీర్లు అధికారికంగా రాజీనామా చేశారని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు.

పొందూరు: మండలంలోని కింతలి గ్రామంలో 22 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయం కార్యదర్శికి అందించారు. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమన్నారు.

సారవకోట: మండలంలోని బద్రి, తొగిరి పంచాయతీలకు చెందిన 13 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. బద్రి పంచాయతీకి చెందిన 10 మంది, తొగిరి పంచాయతీకి చెందిన ముగ్గురు తమ రాజీనామ పత్రాలను ఎంపీడీఓ రాంబాబుకు అందజేశారు.

బూర్జ: మడలంలోని పాలవలస గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పాలవలస గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి హితేంద్రకుమార్‌కి అందజేశారు.

కొత్తూరు: మండలంలోని దిమిలి గ్రామ సచివాలయం పరిధిలో 11 మంది వలంటీర్లు రాజీనా మా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. పారాపురం గ్రామానికి చె ందిన వలంటీర్ కుంచాల రమణమ్మ తన రాజీనా మా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందించారు.

ప్రగతి పథంలో తురకపేట

గ్రామ సచివాయం పరిధిలో కుటుంబాలు	డీబీటీ	నాన్ డీబీటీ
2,982	రూ.16,39,70,106	రూ.3,22,29,304

- ఈ ఐదేళ్ల జగనన్న పాలనలో ఎంతో అభివృద్ధి
- గ్రామంలోనే అందుతున్న ప్రభుత్వ సేవలు
- భవన నిర్మాణాలతో సంతరించుకున్న పట్టణ శోభ



ఎల్.ఎన్.పేట: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలే మారిపోయాయి. ప్రభుత్వ పరిపాలనా భవనాల నిర్మాణంతో పట్టణ శోభ సంతరించుకుంది. ప్రతీ చిన్న అవసరానికి మండల కేంద్రానికి పరుగులు తీసే దుస్థితి నుంచి ఊరిలోనే అన్ని సేవలు అందుకునే పరిస్థితి ఏర్పడింది. జగనన్న తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ఊరిలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ సేవలు అందించే అధికారులు ఊరిలోకే వస్తున్నారు. మండల కేంద్రానికి వెళ్లి రోజంతా కాపలా కాసుకుని, డబ్బులు ఖర్చు చేసుకునే దుస్థితి నుంచి ఎలాంటి ఖర్చు లేకుండా ఊరిలోని ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేసుకునే రోజుల్లోకి వచ్చామని ఎల్.ఎన్.పేట మండలం తురకపేట గ్రామస్తులు సంతోషంగా చెపుతున్నారు.



తురకపేట జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం

ఐదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి ఇలా..

- సుమారు రూ.2 కోట్లతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆస్పత్రి) మంజూరైంది.
- సచివాలయం పరిధిలో రూ.1.52 కోట్ల ఖర్చుతో 62 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల సేకరణ.
- సుమారు రూ.కోటి ఖర్చుతో గ్రామ సచివాలయ, రైతు భరోసా, హెల్త్ వెల్త్ కేంద్రం భవనాల నిర్మాణం.
- రూ.50 లక్షల ఖర్చుతో సిమెంట్ డ్రైనేజీల నిర్మాణం.
- సుమారు రూ.50 లక్షల గ్రామ సచివాలయం పరిధిలో గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు నిర్మాణం.



ఇంటింటికీ తాగునీటి కుళాయిలు



తురకపేట గ్రామ సచివాలయ భవనం



రైతు భరోసా కేంద్రం



హెల్త్‌వెల్త్ భవనం

మార్కులు ఆన్‌లైన్ చేయాలి

హిరమండలం: పార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షలకు సంబంధించిన మార్కులు ఆన్‌లైన్ చేయాలని ఎంఈఓ కె.రాంబాబు సూచించారు. సవరచొర్లంగి ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. సీబీఏ 2 పేపర్స్, గ్రేడింగ్ రిజిస్ట్రార్‌ను తనిఖీ చేశారు. అడ్మిషన్లపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్సీ కార్యలయలంలో సీఆర్పీలతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల ప్రమోట్ జాబితాలు తయారు చేసి ఈ నెల 25లోగా ఎమ్మార్సీకి అందజేయాన్నారు. సీఆర్పీలు శ్రీదేవి, ధనుంజయ రావు, గోవింద రావు, సీతంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

జలుమూరు: చల్లవానిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని తిలారు, జలుమూరు ఫీడర్‌లలో శనివారం మరమ్మతులు చేయనున్నారు. ఏఈ వి.వెంకటేశ్వరరావు గురువారంతెలిపారు. ఉద యం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చల్లవానిపేట, తిలారు, టెక్కలి పాడు, రావి పాడు, రా వాడపేట, హరికృష్ణమ్మపేట, లింగాలవలస, సోదాం, దరివాడ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరా యం కలుగుతుందన్నారు.